13)భైరవి

ప॥ అయ్యో మాయల బొంది అందు నిందు నున్నవారు । యియ్యగొన గర్తులుగా రెఱుగరు జడులు ॥

చ॥ చుక్కలై యుండినవారు సురలై యుండినారు । యిక్కడనుండిపోయినయీజివులే ।
దిక్కుల వారి నిందరు దేవతలంటా మొక్కేరు । యెక్కుడైనహరి నాత్మ నెఱుగరు జడులు ॥

చ॥ పాతాళవాసులకు పలులోకవాసులును । యీతరువాతనుండినజీవులే ।
కాతరాన వారిపుణ్యకతల వినేరుగాని । యీతల శ్రీహరికత లెఱుగరు జడులు ॥

చ॥ యిరవెఱిగినముక్తు లెఱుగని బుద్ధులు । యిరవై మనలోనున్న యీజీవులే ।
సిరుల మించినవాడు శ్రీవేంకటేశ్వరుడే । శరణాగతులు చక్క చక్కగారు జడులు ॥